




# ఖమ్మంలో ఘనంగా విక్టరీ వెంకటేష్ బర్త్‌డే

సినీ హీరో, విక్టరీ వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. విక్టరీ వెంకటేశ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన హీరో వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలను పలు చోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఖమ్మం ముస్తాఫా నగర్‌లోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడే అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా విక్టరీ వెంకటేశ్ తెలంగాణ స్టేట్ కమిటీ గౌరవ సలహాదారులు ఠాగూర్ కోటి, మాచర్ల తిరుమలరావు, గౌరవ సలహాదారులు నారమళ్ల వెంకన్న, మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, విక్టరీ వెంకటేశ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డి.సైదులు, ఖమ్మం నగర ప్రెసిడెంట్ గొడెల రాము, టీఆర్కే ప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ జి.విజయ్, సోషల్ మీడియా ఇంచార్జ్జీ దొంతు సతీష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ వై.ఖాళీ చరణ్, నాయకులు చింతకాయల ఉపేందర్, ఎస్‌కే బాజీ, సూరపల్లి పవన్, ఎడెల్లి మధుబాబు, ఎస్ కే శంషూర్, మాచర్ల మణికుమార్, డి.నాగ, ఎస్‌కే సలీం, అంకతి సతీష్, మహిళా నాయకులు కాసిమళ్ల భవాని, గుంతేటి రోజా, ఎస్ కే నస్రీన్, ఖమ్మం రూరల్ వైస్ ప్రెసిడెంట్ అంకతి దామోదర్ తదితులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గడచిన 30ఏండ్లుగా విక్టరీ వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాబోవు సంక్రాంతికి బ్లాక్ బస్టర్ మూవీ విడుదల అవుతున్న సందర్భంగా అందరూ ఆ సినిమా కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. హీరో వెంకటేశ్ అంటే మాకు ఎనలేని గౌరవమని అన్నారు. ఈ రోజు మా అందరి పుట్టిన రోజుగా భావిస్తామని అన్నారు. ప్రతీ ఏడాది వెంకటేశ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం పేదలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. విక్టరీ వెంకటేశ్ పేరుతో అనేక మందికి పేదలకు ఆర్దిక సాయం చేస్తున్నామని తెలిపారు. రాబోవు సినిమా భారీ హిట్ సాధించాలని వారు ఆకాంక్షించారు. ఆయన ఫ్యాన్స్ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సంక్రాంతి పండుగకు రాబోతున్న సినిమాకోసం అందరం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు విక్టరీ వెంకటేశ్ ఫ్యాన్స్ అసోసియేషన్‌కు తమ కృతజ్ఞతలు తెలిపి, అభినందనలు తెలిపారు.